

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8


# ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..





- టిఆర్ఎస్‌లో ఉత్సాహం
- కాంగ్రెస్కు డేంజర్ బెల్





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్య:** నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి రెండవ విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు వారికి మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలను పరిశీలిస్తే బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్సాహం కాంగ్రెస్ పార్టీకి డేంజర్ బెల్ ముగించినట్లు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ల పరిస్థితి ఎక్కడ వేసింది అక్కడే అన్నట్లు కనిపిస్తుంది రెండు పార్టీల బలాబాలాలు తగ్గింది లేదు పెరిగింది లేదు అన్న సందర్భంగా ఉన్నాయి. నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అధికార పార్టీ హంగులు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి స్వల్పతీర్థం ఓటమిపాలయ్యారు ఆ తర్వాత ఆయన టిఆర్ఎస్‌లో కొనసాగే విషయంలో డోలాయమానంగా ఉండటం పార్టీ మారే విషయంలో పొలిటికల్ చౌరస్తాలో నిలబడ్డ విషయం బహిరంగ రహస్యం. ఇక పార్టీ బిగ్ బాస్ కెసిఆర్ కుటుంబ కలహాలు అవినీతి ఆరోపణలు కేసులు ప్రధానంగా కూతురు కవిత కుటుంబ సభ్యులపైకి విమర్శనాస్త్రాలు ఎక్కువ పెడుతుండడంతో రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు క్యాడర్ నిర్మితతో ఉండిపోయింది. ఒకవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి ఊదరగొడుతున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే సర్పంచి ఎన్నికల ఫలితాలలో ఎలాంటి ఎదుగుదల లేకుండా గొర్రెతో ఒక బెత్తడే అన్న చందంగా ఉండిపోయింది. ఇక బిఆర్ఎస్‌లో లీడర్ నుండి కేడర్ వరకు కకావికలమవుతున్న గ్రామీణ ప్రజలు మాత్రం ఆ పార్టీ పట్ల విశ్వాసం సడలేదన్న విషయం ఈ ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక సర్పంచ్ ఎన్నికల ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే నాగర్కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాలు ఉండగా 131 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 71 మంది

మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలి

- మంత్రి వాకిటి శ్రీహరి



**అమరచింత, సూర్యన్యూస్:** ఇటీవల జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలలో ఎన్నుకోబడిన నూతన సర్పంచులు, ప్రజా ప్రతినిధు లందరూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. మంగళవారం మక్తాల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అమరచింత మండల పరిధిలోని ధర్మపూర్, నాగల కడుమూరు, చింత రెడ్డి పల్లె, పలు గ్రామాలలో ఎన్నుకోబడిన నూతన సర్పంచులకు మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాల ద్వారా నిధులను మంజూరు చేసి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. అమరచింత మండలంలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుటకు తనవంతుగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రత్యేక నిధులను అందించుటకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజా సహకారాన్ని తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షుడు ఎస్. ఎం. అరుణ్ కుమార్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు సావిత్రమ్మ, శివకుమార్, రామేశ్వరమ్మ, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమికి యాక్షన్ ప్లాన్

- వింజమూరు డీల్ రూ. 70 లక్షలు ?
- గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపకాలు
- కాంగ్రెస్ అభ్యర్థిని డమ్మీగా ప్రచారం



**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** గ్రామపం చాయితి 2వ విడత సర్పంచ్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు వెలుగు చూస్తున్నాయి. గ్రామంలో ఓటర్లకు డబ్బులు పంపిణి చేయ డం, మద్యం సరఫరా చేయడంతోనే కాకుండా కొత్తరకం వ్యూహానికి తెరలే పారు. అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించడమే ధ్యే యంగా ప్రతిపక్షాలు అధికార పక్షం

మిగతా 2లో

# నేడు మూడో విడత ఎన్నికల పోరు.!

- 5మండలాల్లో జరగనున్న ఎన్నికలు
- బ్యాలెట్ బాక్స్‌లతో వెళ్లిన పోలింగ్ సిబ్బంది
- ఇప్పటికే గ్రామాలకు చేరుకున్న ఓటర్లు



**సూర్య, వనపర్తిప్రతినిధి:** జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికల పోరు బుధవారం జరగనుంది. అందుకు సంబదించిన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రిని అధికారులు పరిశీలిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టణాల్లో ఉంటున్న ఓటర్లు గ్రామాలకు ఇప్పటికే చేరుకున్నారు. జిల్లాలోని 5మండలాల్లో జరిగే మూడో విడత ఎన్నికల సమరంలోకి అన్ని పార్టీలు దూకాయి. ఇప్పటికే హెూరాహెూరీ



ప్రచారాన్ని సాగించారు. ఈ మూడో విడతలో జిల్లాలోని పెబ్బేరు, చిన్నం బావి, విపనగండ్ల, శ్రీ రంగాపురం, పాన్ గల్ మండలాల పరిధిలో ఉన్న 81సర్పంచులు, 702వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. 5 మండలాల్లో మూడో విడత ఎన్నికలు : మొదటి, రెండో విడత ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసుకొని, మూడో విడత ఎన్నికలను జిల్లాలోని 5 మండలాల్లో బుధవారం నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్‌లతో పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు తరలివెళ్లారు. పెబ్బేరు మండలంలో 17 సర్పంచి, 141 వార్డు మెంబర్లు, చిన్నంబావి

మిగతా 2లో

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మూడవ విడత గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల నిర్వాహనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. అడ్డాకల్, బాలా నగర్, భూత్పూర్, జడ్చర్ల, మూసాపేట మండలాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, వార్డ్ సభ్యులకు నేడు అనగా బుధవారం పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై మండలాల పరిధిలో మొత్తం 133 జి.పి.లు, 1152 వార్డ్ సభ్యులకు గాను 10సర్పంచ్‌లు, 231 వార్డ్ లు ఏకగ్రీవం అయ్యాయి అని తెలిపారు. జడ్చం మండలంలో ఒక జీరో నామినేషన్, 7 వార్డ్ సభ్యులకు జీరో నామినేషన్ పోను 122 సర్పంచ్‌లు, 914 వార్డ్ సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభం. పోలింగ్ రోజునే సర్పంచ్ ఎన్నిక ఉప సర్పంచ్ ఎన్నిక, వార్డు సభ్యుల ఎన్నిక ఉంటుందన్నారు.

## ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

(మొదటి పేజీ తరువాయి)

గెలుపొందగా టిఆర్ఎస్ 50 మంది అభ్యర్థులను గెలిపించుకొని తమ వన్నె తగ్గలేదంటూ అధికార పార్టీకి ఛాలెంజ్ విసిరింది. ఇక భారతీయ జనతా పార్టీ మూడు స్థానాల్లో సిపిఐ ఒక స్థానంలో గెలుపొందగా స్వతంత్రులు కాంగ్రెస్ ఇతర ఉమ్మడి పార్టీల అభ్యర్థులు ఐదుగురు గెలుపొందారు. మొత్తం మీద టిఆర్ఎస్ పార్టీకి గ్రామీణ స్థాయి ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నది కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత చర్చకు పోవాల్సిన అవసరం ఉందన్న విషయం ఈ గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

## కాంగ్రెస్ ఓటమికి యాక్షన్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకులతో చేతులు కలిపి యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. మహబూ బ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ఊహించని విధంగా జరిగినవి. అన్ని చోట్ల మాదిరిగా ఇక్కడ కూడా మద్యం ప్రవాహం, డబ్బు పంపిణీ జరిగింది. అయితే రాజకీయంగా దెబ్బతీసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ప్రతిపక్షాలతో కొమ్ముక్కై కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి ఢీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. సర్పంచ్ ఎన్నికల పోలింగ్‌కు మూడు రోజుల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి ప్రచారం చేసుకోవడం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని దమ్మీగా చూపించడం గ్రామస్థాని నుండి మండల స్థాయి వరకు నాయకులను డబ్బులతో కొనుగోలు చేయడం కారణంగా వింజమూరులో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణము అని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నామమాత్రమేనని తానే అసలైన కాంగ్రెస్ అభ్యర్థినిఅని కొంతమంది నాయకులద్వారా గ్రామంలో ప్రచారం చేయగా ఇది వైరల్ అయ్యింది. ఇందుకు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మండల నాయకులతో చేతులు కలిపి ప్రతిపక్షాలకు వంతపాడగా ఒక్కక్కరికి 50 వేల నుండి 5 లక్షల వరకు మొత్తం 70 లక్షల రూపాయాలు ఢీల్ కుదిరినట్లు ప్రచారం జరుగుతుంది. ఇందులో ఓ ప్రముఖ పత్రికకు చెందిన మండల విలేకరికి కూడా కార్యకర్త అవతారము ఎత్తి కాంగ్రెస్ ఓటమికి కారణం అయ్యారు అని పలువురు అంటున్నారు. ఓటర్లను తికమక చేసేందుకు సదరు విలేకరి కూడా పెద్ద ఎత్తున ముడుపులు పుచ్చుకున్నట్లు తెలుస్తుంది. వింజమూరు గ్రామానికి చెందిన అధికార పార్టీ అధ్యక్షుడే కాంగ్రెస్ అభ్యర్థికి బదులుగా ప్రతిపక్ష అభ్యర్థికి బహిరంగంగా ప్రచారం చేయడంతో తెరవెనుక జరుగుతున్న రాజకీయాలు తెలియక కాంగ్రెస్ అభ్యర్థి ఒంటరిపోరు సాగించారు.

## నేడు మూడో విడత ఎన్నికల పోరు.!

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో 16 సర్పంచి, 139 వార్డు మెంబర్లు,వీపనగండ్ల మండలంలో 14 సర్పంచి,124 వార్డు మెంబర్లు, శ్రీరంగాపూర్ మండలంలో 8 సర్పంచి, 77 వార్డు మెంబర్లు , పానగల్ మండలంలో 26 సర్పంచి, 221 వార్డు మెంబర్లతో కలిపి మొత్తం 5మండలాల్లో 81 గ్రామ సర్పంచి, 702 వార్డు మెంబర్లకు బుధవారం పోలింగ్ నిర్వహించనున్నారు.మొత్తంగా 968 పిఓలు, 1271 ఒపీఓ లు పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. పెబ్బేరు, చిన్నంబావి, విపన గండ్ల, పాన్ గల్ మండల కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్. ఆదర్శ్ సురభి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. 1300 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో భారీ భద్రత : జిల్లాలోని 5మండలాల్లో జరిగే మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.1300 మంది పోలీస్ అధికారులు,సిబ్బందిచే ఎన్నికలను జరిపేందుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ. సునీత తెలిపారు.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగే పోలింగ్ లో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.

# పోలింగ్ సామాగ్రి పంపిణీ

## - పర్యవేక్షణ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు. జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బాలానగర్, జడ్చర్ల, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట్, మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానం, రవాణా ఏర్పాట్లు, తదితర అంశాలను ఆమె సమీక్షించారు. బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. జోన్ వారిగా, రూట్ వారిగా కౌంటర్లు ఏర్పాటు చేశారా, పోలింగ్ సిబ్బంది రిసెప్షన్‌కు ప్రత్యేక కౌంటర్లు ఉన్నాయా, పీఓలు, ఓపీఓల హాజరు, రిపోర్ట్ చేసిన సమయం సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు. అక్కడ పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను సవివరంగా పరిశీలించారు. తదుపరి అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. భూత్పూర్, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. మూసాపేట మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. రూట్ వారిగా పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేశారా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సిబ్బందికి పలు సూచనలు చేశారు.,రూట్ వారిగా బస్సులు ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఓలు పోలింగ్ సామాగ్రి స్వీకరించే సమయంలో అందిన మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సులు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను ఫారం-9లోని పోటీ అభ్యర్థుల వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు. చిన్న తప్పిదం జరిగినా దానికి పీఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి స్వీకరించిన అనంతరం పి.ఓ.లు, ఓ.పిఓలు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు (డిసెంబర్ 17 ) న పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారులుఎం.పి.డి. ఓ,తహశీల్దార్ లు, ఎం.ఈ.ఓ.లు తదితరులు ఉన్నారు.

# న్యాయం చేయాలంటూ ధర్నా

### - రోడ్డు ప్రమాదంలో మృతి పై అప్పంపల్లి వాసుల ఆగ్రహం

### - రోడ్డుపై బైఠాయించి బాధితుల నిరసన - న్యాయం చేస్తామని ఎస్ఐ హామీతో విరమణ





**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద వడ్డేమాన్ గ్రామ సమీపంలో గల ప్రధాన రహదారిపై కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన తెలుగు మధు( 35) నెల్లికొండి గ్రామం నుంచి బైకుపై వస్తుండగా ఎదురుగా గరుడ పెస్టిసైడ్ కంపెనీ చెందిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో తలకు రక్త గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాద ఘటన తెలియగానే మృతుని భార్య, బంధువులు గ్రామస్తులు తరలివచ్చి ఆందోళనకు దిగారు. ఇద్దరు సిఐలు, స్థానిక ఎస్సై ఆందోళనకారులకు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిచ్చారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన నేరస్థున్ని పట్టుకొని వదిలేసారని మంగళవారం మృతుని భార్య పిల్లలు, కుటుంబ సభ్యులతో పాటు అప్పంపల్లి గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆత్మకూరు - దేవరకద్ర ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నా చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో పోలీస్ స్టేషన్ ముట్టడికి దిగారు. నిరుపేద కుటుంబమైన మృతునికి కుటుంబాన్ని గరుడ పెస్టిసైడ్ కంపెనీ ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సుమారు మూడు గంటల పైగా ధర్నా కొనసాగడంతో పలు వాహనాలను నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి ఆందోళన చేపడుతున్న వారి వద్దకు వెళ్లి ఎన్నికలు పూర్తయిన వెంటనే నేరస్తుని తీసుకొస్తామని కంపెనీ నుంచి బాధితుని కుటుంబానికి తగు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిచ్చారు. అనంతరం మృతుని భార్య మనీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు .ఈ ధర్నా మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, వివిధ పార్టీలనాయకులు మనోహర్ రెడ్డి, మన్యం గౌడ్, దేవేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, బొయరాజులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి

### - గ్రామాల సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేయాలని రాష్ట్రంలోనే రాబోయేది మరోసారి కాంగ్రెస్ పార్టీ అని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర. మరియు కౌకుంట్ల మండలా. నూతనంగా గెలిచిన సర్పంచులు. నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి వారి నివాసం.లో. కౌకుంట్ల. వెంకటగిరి. వెంకంపల్లి.జీనగారాల.డోకూర్ ఇలా తదితర గ్రామాల నూతన సర్పంచులు ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసరూ. అనంతరం. ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రతి ఒక్కరు సలవుతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలోని మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సర్పంచ్ నిరంతరం కష్టపడి పని చేయాలని గ్రామాల అభివృద్ధి రూపురేఖలు మార్చాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ బొమ్మనపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన చేసిన జిల్లా ఎస్పీ



**అచ్చంపేట సూర్య న్యూస్:** మండలపరిధి లోని సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ కింద క్రిటికల్ గ్రామపంచాయతీగా ఉన్న బొమ్మన్పల్లి పోలింగ్ స్టేషన్ను మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ క్రింద క్రిటికల్ గ్రామపంచాయతీలో ఉన్న బొమ్మనపల్లి పోలింగ్ స్టేషన్ ని సందర్శించి అక్కడ ఉన్న పోలీస్ ఆఫీసర్స్ కి పలు సూచనలు సలహాలు చేశారు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భద్రతా కల్పించామని తెలిపారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాల్పేట పాఠశాల విద్యార్థిని ఎంపిక



**గోపాలపేట సూర్య :** జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు మండల కేంద్రంలోని ఎస్ జిఎఫ్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అండర్ 17 స్వరూప ఎంపికైనట్లు హెచ్ఎం రంగస్వామి ఫిజికల్ టీజర్ సురేందర్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు డిసెంబర్ 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జార?ండ్ లోని రాంచి పట్టణంలో జరుగు జాతీయ స్థాయి అండర్ 17 ఫుట్బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక అయిందని నవంబర్ నెలలో నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో గోల్కీపర్గా అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు కల్వకుర్తిలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్నట్లు తెలిపారు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి గవర్నమెంటులలో మూడు సార్లు పాల్గొన్నదని మధ్యప్రదేశ్లో సబ్ జూనియర్ నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొన్నదని కల్వకుర్తిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ గోల్డ్ కీపర్గా అవార్డు రావడం జరిగినట్లు ఫిజికల్ టీచర్ తెలిపారు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన స్వరూపని పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు అభినందించారు.

## మూడో విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### - అసిస్టెంట్ ఎన్నికల నిర్వహణ అధికారి తిరుపతన్న



**సూర్య ఉండవల్లిన్యూస్:** గ్రామాల్లోని సర్పంచ్ వార్డు నంబర్ల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి తిరుపతన్న అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ముందు అధికారులకు నియామక ఉత్తర్వులు వస్తు సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చేసినట్లు వారు తెలిపారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు. రెండు గంటల నుంచి మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు కార్యక్రమం చేపట్టేందుకు అధికారులు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సుమారు 600 మంది సిబ్బంది బాధ్యత నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోలీస్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లోనూ వస్తు సామాగ్రి తో శాంతిభద్రతల పర్యవేక్షణ కు చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమ యాత్రంగా ఉన్నట్లు వారు తెలిపారు. సీఐ. ఎస్సై. శాంతి భద్రతల పర్యవేక్షణ లో భాగస్వాములు అయినట్లు వారు తెలిపారు.

## శివకుమార్ రెడ్డిని కలిసిన వత్తుగుండ్ల సర్పంచ్ మ్యాకలి వెంకటమ్మ హన్మంతు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూ స్ :** దామరగిద్ద మండల పరిధి లోని వత్తు గుండ్ల గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మ్యాకాలి వెంకటమ్మ ,హన్మంతు ముదిరాజ్లుతో పా టు గ్రామవార్డు మెంబర్లు గ్రామ యువనాయకులు మంగళవా రం పార్టీ కార్యాలయంలో కాంగ్రె స్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పాల్గొన్నారు.

# చివరి దశ ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించాలి

### - ఊట్కూర్ డిస్ట్రిబ్యూషన్ / రిసెప్షన్ సెంటర్ను తనిఖీ చేసిన కలెక్టర్





**ఊట్కూర్ సూర్యన్యూస్:** జిల్లాలో తొలి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ను విజయవంతంగా నిర్వహించినట్లే, చివరి విడత ఎన్నికల పోలింగ్ను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం ఊట్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మూడో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్కు అవసరమైన సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ఊట్కూర్ డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ సెంటర్ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో తొలి, రెండో విడత ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంలో అధికారులు, పోలింగ్ సిబ్బంది కృషి అభినందనీయమని తెలిపారు. అయితే చివరి దశలో ఎన్నికల పోలింగ్ జరిగే ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణ, నర్వ మండలాల పరిధిలో గత రెండు విడతలతో పోలిస్తే పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది సంఖ్య ఎక్కువగా ఉన్నందున బుధవారం జరిగే పోలింగ్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరించిన వెంటనే ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఒపినియన్ పోలింగ్ ఆఫీసర్లు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, చెక్లిస్ట్లో పేర్కొన్న సామాగ్రి మొత్తం ఉందో లేదో ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలని ఆదేశించారు. ఇతర జిల్లాలలో బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, మన జిల్లాలో అలాంటి పొరపాట్లు జరగకుండా పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు సరిగ్గా ముద్రితమయ్యాయా లేదా తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, సామాగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించి, సిబ్బంది సకాలంలో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అనంతరం ఓటింగ్ ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని ఆదేశించారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసుల బందోబస్తు ఉండాలని స్పష్టం చేశారు. త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ సదుపాయాలు, రాకపోక మార్గాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఫేజ్%-%1, ఫేజ్%-%2 ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, మూడో విడత ఎన్నికలు కూడా అదే విధంగా ప్రశాంతంగా జరుగుతాయని ఆమె తెలిపారు. జిల్లాలోని కృష్ణ, మాగనూరు, మక్తల్, నర్వ, ఊట్కూర్ మండలాలలో జరిగే సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల కోసం ప్రణాళికాబద్ధంగా రూట్ మ్యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. మండలాల వారీగా ఓటర్ల సంఖ్య ఇలా ఉందని తెలిపారు: కృష్ణ %-% 21,847, మాగనూరు %-% 19,145, మక్తల్ %-% 43,701, నర్వ %-% 26,175, ఊట్కూర్ %-% 41,780, మొత్తం ఓటర్లు %-% 1,52,648 ఎన్నికల నిర్వహణ కోసం 2586 పీఓలు, ఒపిఓలు, 32 జోనల్ అధికారులు, 29 రూట్ అధికారులు నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 52 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు, మొత్తం 1,083 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# పోలింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **మండలంలో 18 వార్డులు, అప్పాపూర్ పెంట సర్పంచ్ ఏకగ్రీవం**
- **22 గ్రామపంచాయతీలకు 62,188 వార్డులకు 418 రంగంలో ఉన్నవారి భవితవ్యం తేల్చనున్న ఓటర్లు**
- **మండలంలో 31,520 ఓటర్లలో మహిళలు 15, 965, పురుషులు 15, 554 మంది ఓటర్లు**
- **పురుషుల కంటే 41 మంది మహిళ ఓటర్లు అధికం**



**లింగాల, సూర్య న్యూస్:** మండలంలో మూడవ విడతలో జరుగుతున్న పంచాయితీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మండలంలోని 23 గ్రామపంచాయితీలలో ఒక అప్పాపూర్ పెంట సర్పంచ్, 206 వార్డులకు గాను 18 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం 22 గ్రామపంచాయితీలకు 62 మంది, 188 వార్డులకు 418 మంది సభ్యుల భవితవ్యంను ఓటరు తేల్చనున్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికలను నిర్వహించేందుకు వచ్చిన మహిళా ఉద్యోగుల వెంట వారి కుటుంబ సభ్యులు వచ్చారు.ఎన్నికల సిబ్బందికి ఇచ్చిన ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకున్న తరువాతనే వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లారు. నలుగురు జోనల్ ఆఫీసర్లు, ఎనిమిది మంది రూట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో ఎన్నికల సాఫీగా నిర్వహించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు మండల ఎన్నికల అధికారి, ఎ పిడివో చంద్రశేఖర్ తెలిపారు. పోలీస్ పహారా మద్య ఎన్నికల సామాగ్రితో సిబ్బంది ఆయా గ్రామాలకు తరలివెళ్లారు. అప్పాపూర్ చెంచుపెంట సర్పంచ్ గా నిమ్మల శివమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అప్పాపూర్ పెంట 8 వార్డులు,రాంపూర్ 4వార్డులు, బాకారం 2 వార్డులు, కెసి తాండా, అవుసలి కుంట, ఎంసి తాండ, వల్లభాపూర్ గ్రామ పంచాయతీ లో ఒక్కొక్క వార్డుల చొప్పున ఏకగ్రీవం అయ్యాయి. రాయవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పోటీలో 6 మంది, లింగాల, పద్మన్నపల్లి లకు 5 మంది చొప్పున పోటీలో నిలిచారు. సురాపూర్,బాకారం గ్రామపంచాయతీలకు నలుగురు చొప్పున ఎన్నికల బరి నిలిచారు. దత్తారం, ధారారం, కోమటికుంట, శాయిన్ పేట ముగ్గురు చొప్పున, మగ్దుంపూర్, కొత్తకుంటపల్లి, అంబటిపల్లి, కేసితాండా, అవుసలి కుంట, క్యాంపు రాయవరం, అప్పాయిపల్లి, ఎంసి తాండ, శ్రీరంగాపురం, చెన్నంపల్లి, జిలుగుపల్లి, రాంపూర్, వల్లభపూర్ గ్రామపంచాయతీలో నువ్వా నేనా అనే రీతిలో ద్విముఖ పోటీ నెలకొంది. పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులను నిర్దేశించేందుకు మండలంలో మొత్తం ఓటర్లు 31,520, మందికాగా, అందులో మహిళలు 15,965 మంది, పురుషులు 15,554 మంది ఇతరులు ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా పురుషుల కంటే 41 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కొత్తకుంటపల్లి గ్రామంలో 2, పద్మనపల్లిలో 5మంది, రాంపూర్ లో 8మంది, రాయవరం 25మంది, క్యాంప్ రాయబారం 31మంది, ఎంసీ తాండ 36మంది,కోమటికుంట 50మంది , దారారం 82 మంది అవుసలి కుంట గ్రామంలో 131మంది పురుషులకంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు.దత్తారం గ్రామంలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు ఒక్కరే అధికంగా ఉన్నారు. శ్రీరంగాపురంలో ఇద్దరు, కేసీ తండాలో ఐదుగురు, చెన్నంపల్లి, మగ్దుంపూర్ గ్రామాలలో ఏడుగురు చొప్పున, సురాపూర్లో 9 మంది, బాకారంలో 11 మంది, అంబటిపల్లిలో 19 మంది, సురాపూర్లో 22 మంది, వల్లభాపూర్లో 25 మంది, జిలుగుపల్లిలో 29 మంది, అప్పాయిపల్లిలో 68 మంది పురుషులు మహిళా ఓటర్ల కంటే అధికంగా ఉన్నారు. అత్యధికంగా లింగా లలో 6306 మంది, అత్యల్పంగా కేసి తాండ 401 మంది (అప్పాపూర్ పెంట 330 మంది ఏకగ్రీవమయింది) ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఆయాగ్రామాలలో శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## లింగల్‌చేడ్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### - గ్రామ సర్పంచ్ శశికళ ప్రవీణ్



**కోయిలకొండ సూర్యాన్యూస్:** మండలంలో ఉన్న లింగల్ చేడ్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండిసమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శశికళ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ జరిగిన ఎన్నికలలో గ్రామప్రజలు నమ్మకంతో గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటానని వారన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలంతా కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కృషిచేద్దామని ఆమె తెలియజేశారు. గ్రామ సర్పంచిగా మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఏడుకొండలు



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలోని పెరికివీడు గ్రామ ఉప సర్పంచిగా ఏడుకొం డలను వార్డు సభ్యు లంతా కలిసి ఎన్నుకు న్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరిగిన రెండవ విడత ఎన్నికలలో భాగంగా ఆరవ వార్డు నెంబర్‌గా గెలుపొందిన ఏడుకొండలను ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలియజేశారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఏడుకొండలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సూరారం ఉపసర్పంచిగా అఖిల్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న సూరారం ఉపసర్పంచిగా అఖిల్ ఎన్నికయ్యారని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు (మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) సూరారం వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రజలతో ఐక్యంగా ఉండి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా మండలంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రలోభాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకులు

### - చీరల పంపిణీకి బిఆర్ఎస్ నేతల యత్నం

### - అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నానా రకాలుగా యత్ని స్తున్నారు. వనపర్తి జిల్లా పాన్ గల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నేత రమేష్ రెడ్డి ఇంటి వద్ద బిఆర్ఎస్ నేతలు ఓటర్లకు చీరలు పంపిణీ చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.దీంతో బిఆర్ఎస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. బిఆర్ఎస్ నేత ఇంటి వద్ద దాదాపు 5 వేల చీరలు ఉండటంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని చీరలను స్వాధీనం చేసుకున్నారు. పట్టపగలే ఓటర్లకు చీరలు పంచేందుకు బిఆర్ఎస్ నాయకులు బరితెగించడం అందరినీ విస్మయానికి గురిచేసింది.

# హెచ్‌పీవీ టీకాతో సర్వైకల్ క్యాన్సర్‌కు చెక్

### - 14 ఏళ్ల బాలికలకు టీకా ద్వారా భవిష్యత్తు రక్షణ

### - డీఎంహెచ్‌ఓ డా. కె. రవికుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా ఇవ్వడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు, పర్యవేక్షణ సిబ్బందికి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డా. కె. రవికుమార్ మాట్లాడుతూ మహిళలకు వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉందని, దీనిని నివారించడమే లక్ష్యంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకాకరణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో మహిళల్లో క్యాన్సర్ వల్ల కలిగే అస్వస్థతలు, మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు సుమారు 9,500 మంది ఉంటారని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. ఈ నెలలోనే అర్హులైన బాలికల జాబితాను సిద్ధం చేసి, జనవరి నెలలో హెచ్‌పీవీ టీకాకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాలికలకు, వారి తల్లిదండ్రులకు ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఆడ పిల్లల జననాలు తగ్గిన ప్రాంతాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇదే సందర్భంగా డిసెంబర్ 18 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఎల్‌సీడీసీ (%ాజణూ%) సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధిగ్రస్తులు, మద్యం సేవించే వారు, ధూమపానం చేసే వారు, గతంలో క్షయ వ్యాధి చికిత్స పొందిన వారు, క్షయ రోగుల కుటుంబ సభ్యులకు ఎక్స్‌రే, కఫ పరీక్షలు నిర్వహించడం ద్వారా క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకొని, నాగర్‌కర్నూల్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్లు డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీఘన, భవిష్య భారత్ రాష్ట్ర మేనేజర్ గోపి, జిల్లా మేనేజర్ సజ్జత్ అలీ, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు బాదం రాజేష్, కొట్ర నిరంజన్, ఎన్‌డీవీ చారి, విజయ్, డీవీఎల్ఎం కుమార్‌తో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీపథకంను నీరుగార్చేందుకే బిజెపికుట్ర



**అమరచింత, సూర్యన్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇది విజయం చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అజయ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను కేంద్రం లోని బీజేపీ వికసిత భారత్ అజివిక మిషన్ గా మార్చుతున్న బీజేపీ వైఖరి సరైంది కాదని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారణకు 2005లో యూపీఏ కు వామపక్ష ల మద్దతు తో ఏర్పడ్డ ఉపాధి హామీ పథకాన్ని నేడు బీజేపీ పేరు మార్పు తో పాటు కేంద్రం 90%,రాష్ట్రలు 10%నిధులు భరించే విదంగా చట్టం తెస్తూ సవరణ చేస్తూ కేంద్రం 60%,రాష్టం 40% నిధులు భరించాలనే నిబంధన తో ఉపాధి పథకం ను రాబోయే రోజుల్లో రద్దు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఈశాన్య. హిమాలయల్లో కేంద్రం 90%.అసెంబ్లీ లులేని కేంద్రపాలిత ప్రాంతాల్లో 100%. నిధులను భరిస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఉన్న రాష్టాల్లో 40% బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వాలే భరించలనే కొత్త చట్ట సవరణతో. కేంద్రంలోని బీజేపీ కి ఉపాధి పథకం పట్ల ఉన్నచిత్తశుద్ధి అర్థం అవుతుందని దుయ్య బట్టారు. యూపీఏ, వామపక్షల మద్దతుతో తెచ్చిన చట్టాలు తొలంగించి దేశంలో సానుభూతిని పెంచుకోవడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కుట్రలు చేస్తుంద నీ ఆరోపించారు. దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పువిరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టుతామని ఆయన హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో తమఓటు హక్కును వినియోగించుకోవాలి

### - ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా ఎస్పీ జానకి





**జడ్చర్ల సూర్యన్యూస్:** ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా చురుకుగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జానకిఅన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని డిగ్రీకళాశాల ప్రాంగణంలో పోలీసు సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం జరగనున్న గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాటించాల్సిన చేయవలసినవి%-%చేయకూడనివి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు . ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా చురుకుగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు తలెత్తిన పక్షంలో తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల బందోబస్తు నిమిత్తం మొత్తం 1249 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో 1 ఎస్పీ, 2 అదనపు ఎస్పీలు, 7 డీఎస్పీలు, 29 ఇన్స్పెక్టర్లు, 66 సబ్ ఇన్స్పెక్టర్లు ఉండగా, మిగిలిన 1144 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఈ బందోబస్తు అడ్డకల్, బాలానగర్, భూత్పూర్, జడ్చర్ల, మూసాపేట, నవాబుపేట మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 145 గ్రామాల్లో 212 పోలింగ్ కేంద్రాలు, 1254 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 44 సమస్యాత్మక గ్రామాల్లో 52 పోలింగ్ కేంద్రంలో 394 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 44 రూట్ మొబైల్స్, 16 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (%ఖీూ%), 5 స్ట్రైకింగ్ ఫోర్సులు, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు మోహరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తోందని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - సర్పంచ్ పోటీ అభ్యర్థి బి నాగమణి



**ఉండవల్లి సూర్యన్యూస్:** ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఉండవెల్లి మండల పరిధిలోని బసాపురం గ్రామం సర్పంచ్ అభ్యర్థి బి నాగమణి అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని వారు కోరారు. 25 సంవత్సరాల నుంచి బీసీ ఎస్సీ వర్గాలకే అధికారాన్ని అప్పగించామని ఈసారి జనరల్ మహిళకు రావడం వలన. అభివృద్ధి చేసేందుకు అవకాశం దక్కినట్లు వారు తెలిపారు. పుట్టినిల్లు మెట్టినిల్లు నైనా గ్రామానికి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ఓటర్లను బ్రతిమాలుకుంటు నట్లు వారు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు నా సాయి శక్తుల కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. గ్రామంలోనూ రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు మురుగునీరు లేకుండా ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండి సేవ చేస్తానని వారు తెలిపారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించాలని ప్రార్థించారు.

## బిజెపి మద్దతు దారులను గెలిపించండి

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నమాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** మూడో విడత పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి మద్దతు దారులను ప్రతి ఒక్కరినీ గెలిపించాలని బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతా లను, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన పట్ల ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు.ప్రతి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనే నని రాష్ట్రం ఒక్క రూపాయి ఇవ్వలేదని వివరించాలని సూచించారు.అందువల్లే మొదటి,రెండవ విడత పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని ఆదరించారని అన్నారు.మూడో విడత ఎన్నికల్లోనూ బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## శ్రీ సాయి స్కూల్‌లో ఘనంగా సివి రామన్ ఒలంపియాడ్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో మంగళవారం ఘనంగా సి వి రామన్ ఒలింపియాడ్ సుచిరిండియా ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 33వ రాష్ట్ర స్థాయి సివి రామన్ ఒలింపియాడ్ ఘనంగా నిర్వహించారు. 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 93 మంది విద్యార్థులు మ్యాథ్స్ , సైన్స్ ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలో పాల్గొన్నారని పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల తెలిపారు.ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ఉమ్మడి జిల్లా స్థాయిలో మొదటి, రెండవ,మూడవ బహుమతి మరియు రాష్ట్ర స్థాయిలో మొదటి,రెండవ బహుమ తులతో పాటు యాంగ్ జీనియస్ అవార్డ్స్ హైదరాబాద్‌లో అందచేస్తారని అన్నారు. ఈ పోటీ పరీక్షలు భవిష్యత్తులో విద్యార్థులకు గురుకుల, ఎంసెంట్, నీట్ పరీక్షలలో ప్రశ్న పత్రం మరియు పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలో ముందస్తుగా పాఠశాల స్థాయిలోనే తెలుస్తుందని అన్నారు. ఈ పరీక్షలను పాఠశాల ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా, హెచ్.నర్సింహా, రాధాకృష్ణ, శివ అమర్, మనీలా, వనిత తదితరులు నిర్వహించారు.

## నూతన మొబైల్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే.



**కోడేరు, సూర్యన్యూస్ :** సింగోటం గ్రామానికి చెందిన కేశవ్ మొబైల్ షాప్ ను కోడేరు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేశవ్ మొబైల్‌షాప్‌ను సందర్శించి యజమాని చెన్నను అభినందించి వ్యాపారంలో వృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ ఎంపీడిఓ ఆఫీస్‌లో ఖాళీ.. పాలకుల జాబితా...?

- ఎస్ఆర్‌పీ ఎంపీడిఓలో పేపర్ పాలన...
- "బోర్డుపై పెయింటర్ లేదు... కాగితాలే శాశ్వతమా..?"
- "ఎమ్మెల్యే-ఎంపీ పేర్లు మాయ%ౌ% రెండేళ్లుగా ఎవరి పట్టింపూ లేదా..?"





**శ్రీరంగాపూర్, సూర్యా న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక బోర్డు ప్రస్తుతం అధికార నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, శ్రీరంగాపూర్ అనే శీర్షిక కింద ఉండాల్సిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎం పీ పేర్లు బోర్డుపై కనిపించకుండా పోయాయి. కొన్నిచోట్ల పేర్ల స్థానంలో రంగు పూసి మూసివేయగా, మరికొన్ని ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారిక సమాచారం ప్రదర్శన తీరు ప్రజల్లో నవ్వు పుట్టించే స్థాయికి చేరింది. నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎంపీ పేర్లను బోర్ పై మార్కర్ లేదా పెయింటర్ తో శాశ్వతంగా రాయాల్సిన బదులు కేవలం కాగితం పై రాసి అంటించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంపై కార్యాలయానికి వచ్చే ప్రజలు విస్తుపోతున్నారు. పేర్లు రాయడానికి పెయింటర్ దొరకలేదా..? లేక బాధ్యత తీసుకునే అధికారులే లేరా..? అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్పంచ్ ఎన్నికల ముందు నుంచే ఈ బోర్డు ఇలా ఉండటం, ఎంపీడీవో, ఎమ్మార్వోలు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ పాలకవర్గం లేకపోయినా రోజూ అధికారులు, సిబ్బంది కార్యాలయానికి వస్తున్నా, కనీస సమాచార ప్రదర్శనకూ పట్టించుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. అధికారులు, సిబ్బంది నిత్యం కార్యాలయానికి వస్తున్నప్పటికీ, కనీసంగా బోర్డుపై సమాచారం శాశ్వతంగా నమోదు చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం మూడో విడత పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరుగుతున్నా నేపథ్యంలో, ఎన్నికల సమాచారాన్ని స్పష్టంగా





గౌరవప్రదంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, స్థానిక ఎమ్మెల్యే%-%ఎంపీ పేర్లను బోర్డుపై స్పష్టంగా నమోదు చేసి, కార్యాలయ గౌరవాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా కార్యాలయాల్లో బాధ్యత మాటల్లో కాదు%ౌ% పనిలో కనిపించాలన్నది వారి ఆకాంక్ష. ప్రజా కార్యాలంటే తాత్కాలిక పరిష్కారాలకు కాదు.. శాశ్వత బాధ్యతలు కావాలని స్పష్టం చేస్తున్నారు.

---

## ఉంగరం వర్సెస్ కత్తెర గెలుపు ఎవరిది..

- నాగరాలలో ఎన్నికల సమరం ఉత్కంఠకు చేరింది
- "అనుభవం వర్సెస్ ఆశలు - 'నువ్వా నేనా' అన్నట్టుగా పల్లె రాజకీయ పోరు
- "మూడోసారి పట్టం కోసం సీనియర్ అభ్యర్థి ప్రయత్నం
- తొలిసారి ప్రజల తీర్పు కోసం కొత్త నాయకుడి తపన
- ఎవరికి నాగరాల ప్రజలు ఆశీర్వాదం అందిస్తారు... కొద్ది గంటల్లో తేలనున్న ఫలితం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గ్రామ చరిత్రలోనే అత్యంత ఉత్కంఠ భరితంగా ఈ ఎన్నికలు మారాయని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు గత పదేళ్ల అనుభవంతో మూడోసారి అవకాశం కోరుతున్న అభ్యర్థి మరోవైపు తొలిసారి రాజకీయ రంగంలో అడుగుపెట్టి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవా లన్న ఆశతో ముందుకొచ్చిన కొత్త వ్యక్తి. అనుభవం-కొత్త ఆలోచనలు, గత పాలన-భవిష్యత్ ఆశలు మధ్య ఈ పోరు సాగుతోంది.. గ్రామ అభివృద్ధికి తాను చేసిన సేవలే తన బలం అని సీనియర్ అభ్యర్థి స్పష్టం చేస్తున్నారు. "గతంలో చేసిన పనులే నా గుర్తింపు. గ్రామ ప్రజలందరికీ అక్కాచెల్లె అనుబంధాల ప్రేమతో సదుపాయాల విషయంలో నేను చూపిన చిత్తశుద్ధి ప్రజలకు తెలిసిందే. అనుభవం ఉన్న నాయకత్వం ఉంటేనే గ్రామానికి స్థిరమైన అభివృద్ధి,సాధ్యమవుతుంది" అని ఆయన వాదన. తన పాలనలో పలు సమస్యలకు పరిష్కారం చూపామని, ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులను మూడోసారి అవకాశం ఇస్తే పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామానికి తీసుకొచ్చే విషయంలో తనకు అనుభవం ఉందని, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులు చేయగల సామర్థ్యం తనకే ఉందని ఆయన చెబుతున్నారు. "కొత్తవారికి ఉత్సాహం ఉండొచ్చు కానీ గ్రామ పాలన అంటే అనుభవం అవసరం" అన్నది ఆయన ప్రధాన వాదన. సేవే గుర్తింపు తొలి అవకాశం కోసం కొత్త నాయకుడి పోరాటం.

●మరోవైపు తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన కొత్త అభ్యర్థి ప్రజల మధ్యే ఉంటూ తన వాదన వినిపిస్తున్నారు. "నేను మాటల మనిషిని కాదు. పని చేసే మనిషిని. మీరు పిలిస్తే పలికే అన్నలా, తమ్ముడిలా మీ మధ్యనే ఉన్నాను. 24 గంటలు ఒక సేవకుడిలా పనిచేస్తూ, చేస్తాను" అని ప్రజలను నేరుగా పలకరిస్తున్నారు. అతిగా హామీలు ఇవ్వడం తన పద్ధతి కాదని, తన నిజాయితీ, అందుబాటే తన బలం అని స్పష్టం చేస్తున్నారు. వాళ్లలా వీళ్లలా చేస్తాను. ఇవి చేస్తాను అని గాల్లో మాటలు చెప్పను. నేనెవరో గ్రామ ప్రజలకు తెలుసు. కష్టకాలంలో నన్ను నమ్మిన నా అనుచరులు తన వంతు సహాయం చేశారు. అదే నా రాజకీయ పరిచయం అని చెబుతున్నారు. కొత్త ఆలోచనలు, యువత ఆశలను ప్రతిబింబించే విధంగా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నదే తన లక్ష్యమని అంటున్నారు. కొందరి మాయమాటలు విని మోసపోవద్దని, నిజంగా సేవ చేసే వ్యక్తిని గుర్తించాలని ప్రజలను కోరుతున్నారు. అభివృద్ధి ఎజెండా గ్రామ భవిష్యత్‌పై రెండు వైపుల హామీల్లో. కొత్త వ్యక్తి విధానం.. గ్రామాభివృద్ధినే ప్రధాన ఎజెండాగా ముందుకు



తెస్తున్నారు. పక్కా ఇళ్లు, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తాను అని హామీ ఇస్తున్నారు. రైతుల సమస్యలు, సాగునీరు, మద్దతు ధరలు, కూలీలకు ఉపాధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలు ప్రచారంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి. అన్ని మతాల దేవాలయాలు, అభివృద్ధి, గ్రామంలో సామరస్య వాతావరణం కొనసాగించడం తమ లక్ష్యమని చెబుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పేద పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించాలన్న హామీలూ ఉన్నాయి. అంబేద్కర్ బోధన గుర్తు ఓటే గ్రామ భవిష్యత్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్న పిలుపు గ్రామమంతా వినిపిస్తోంది. ఎవరు గ్రామానికి మేలు చేస్తారో, ఎవరి చేతుల్లో భవిష్యత్ భద్రమో ఆలోచించి ఓటేయాలి" అన్న చర్చలు సాగుతున్నాయి. తీర్పు ప్రజల చేతుల్లోనే అనుభవం ఉన్న నాయకుడిని మరోసారి నమ్మాలా..? లేదా కొత్త ఆశలతో ముందుకొచ్చిన వ్యక్తికి తొలి అవకాశం ఇవ్వాలా..? ఈ ప్రశ్నలకు సమాధానం మరికొన్ని గంటల్లో నాగరాల ప్రజల తీర్పుతో వెలువడనుంది. నిజాయితీ-అభివృద్ధి కోసం ప్రజలు ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న ఉత్కంఠతో నాగరాల పల్లె ఎన్నికల ఫలితాన్ని ఎదురుచూస్తోంది.

# నేడు జరిగే పోలింగ్ కు ఏర్పాటు పూర్తి. పదర ఎంపీఓ హనుమంత్ నాయక్.




**పదర. సూర్యన్యూస్:** నేడు బుధవారం నాడు జరిగే స్థానిక ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పదర ఎంపీ ఓ హనుమంత్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదర మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా జ్యోతి నాయక్ తాండ. గానుగపెంట గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం 8 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 75 పోలింగ్ కేంద్రాలు 92 మంది పి ఓ లు. 150 మంది ఓపిఓలు. నలుగురు జోనల్ ఆఫీసర్లు నలుగురు రూటు ఆఫీసర్లు. ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నికల అధికారులు. సిబ్బంది తమ తమకు కేటాయించిన గ్రామపంచాయతీలకు ఎన్నికల మెటీరియల్ తో వాహనాలల్లో పంపించడం జరిగిందని ఎంపీ ఓ హనుమంతు నాయక్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 7 వేల 9 వందల 42 మంది పురుషులు. 7 వేల 9 వందల మూడు మంది మహిళలు తమ తమ ఓటు హక్కును వినియోగించు కోను న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య. సూపరిండెంట్ జగదీశ్వర్. ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవ వారోత్సవాలు



**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల లో గణితశాస్త్ర అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆద్వర్యంలో గణితశాస్త్ర ది నో త్స వ ం న ు పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణిత విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం పోస్టర్ ప్రజెంటేషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు విభిన్న భావాలతో కూడిన చిత్రాలను చిత్రీకరించి ప్రజెంటేషన్ ను చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ దీని ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ వారోత్సవాల్లో మెంటల్ ఎబిలిటీ టెస్ట్, పోస్టర్ ప్రజెంటేషన్, గణిత శాస్త్రం పై ఉపన్యాస పోటీలు, గణిత శాస్త్ర రంగోలి, గణిత శాస్త్ర స్కాలర్ షిప్ టెస్టు, గ్రూప్ డిస్కషన్, మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, అధ్యాపకులు నాగరాజు, శివ, రాధ కుమారి, స్వప్న వెంకటేష్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉప్పునుంతల మండలంలోని గ్రామాల్లో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాల్లో టీజీఎస్పీ బెటాలియన్‌తో కలిసి పోలీస్ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా మర్రిపల్లి గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరగాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు ప్రజలను కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్సై వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్వహించనున్న చివరి దశ గ్రామ సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**







**అచ్చంపేట సూర్య న్యూస్ :** జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని చివరి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావల సంతోష్ అన్నారు మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సామాగ్రి పంపిణీ, భద్రత ఏర్పాట్ల సమీక్ష, రవాణా మరియు మైక్రో అబ్జర్వర్లకు సూచనలు, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్, మంగళవారం అచ్చంపేట మండల కేంద్రంలోని బర్కతుల్ల ఫంక్షన్ హాల్లో మూడోవ విడత ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండానే హరితహారం చెట్ల తొలగింపు

**- శ్రీశైలం-హైదరాబాద్ హైవేపై పెట్రోల్ బంక్ యజమాన్యం నిర్వాకం - పంచాయతీరాజ్ శాఖ నిశ్శబ్దం**



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం వెల్టూరు పరిధిలోని శ్రీశైలం%-%హైదరాబాద్ నేషనల్ హైవే పై నూతనంగా నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద చెట్లను తొలగించే దుస్థితి నెలకొంది. గత సంవత్సరాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డు వెంట నాటిన మొక్కలు పెద్దవిగా పెరిగిన నేపథ్యంలో, బంక్ యాజమాన్యం జెసిబి సహాయంతో మంగళవారం సుమారు 50 చెట్లను రోడ్డు పక్కల నుంచి తొలగించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక గ్రామపంచాయతీ లేదా మండల అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా చెట్లను తొలగించడం పర్యావరణానికి తీరని నష్టం కలిగిస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనంతో నాటిన హరితహారం మొక్కలను నిర్మాణాల పేరుతో తొలగించడం ప్రజాధనానికి గండి కొట్టడమేనని విమర్శిస్తున్నారు. ఒక చెట్టు పెంచితే పర్యావరణం కాపాడబడుతుందనే అవగాహన ఉన్నప్పటికీ, వాటినే తొలగించడం ద్వారా ప్రకృతిపై నిర్లక్ష్య వైఖరి చూపుతున్నారని పలువురు మండిపడ్డారు. ఈ ఘటనపై గ్రామపంచాయతీ, మండల అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, నేషనల్ హైవేపై ఇలాంటి చర్యలు బట్టబయలవుతున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన బంక్ నిర్వాహకులు నేషనల్ హైవే అధికారుల నుంచి చెట్లు తొలగించేందుకు అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు. అయితే, అనుమతి పత్రాలు చూపాలని కోరగా పర్మిషన్ పత్రాలు సమర్పించకపోవడంతో, అనుమతులు లేనట్టే ఈ చర్యలు చేపట్టినట్లు బట్టబయలవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, చెట్ల తొలగింపుకు ఉన్న అనుమతులపై స్పష్టత ఇవ్వాలని, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

**- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 మండలాల( ఉట్కూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణా, నర్వ)పరిధిలో సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ స్థానాలకు మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఓపిఓ లతో ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి. మధ్యాహ్నం 1గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన



సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.

## బసవన్నగడ్డ కాలనీలో పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని మున్సిపల్ అధికారులు





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బసవన్న గడ్డ 31 వార్డులో పారిశుధ్యం పడకేసిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ జహంగీర్ ఆరోపించారు.కాలనీలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయిందని, మున్సిపల్ అధికారులకుఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. కాలనీలో చెత్తాచెదారాన్ని తొలగించాలని అడిగితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పాలని అంటున్నారు. బసవన్న గడ్డలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని,అధికారులు స్పందించకుంటే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధాన్ని తొలగిస్తామని అన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని బురెడ్డిపల్లి పరిధిలోనిగ్రామంలో ఉచిత గర్భకోశా వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించటం జరిగింది. 14 పశువులకు చూలు పరీక్ష మరియు 9 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించటం జరిగింది.అలాగే 13 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జి శివానంద స్వామి మాట్లాడుతూ ఈ శిబిరాన్ని పశు వులు ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతులు సకాలంలో పశువుల ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించి ఏడాదికి ఒక పశువుకు ఒక దూడ వచ్చేలా చూసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎన్ .వెంకట రాజు ,పశువైద్య సిబ్బంది గోవర్ధన్,కృష్ణయ్య , రషీద్ ,రంగస్వామి, వెంకటేష్ మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

## హడలెత్తిస్తున్న కుక్కలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రజలు హడలిపోతున్నారు. కొన్నిచోట్ల వాహనాలను కుక్కలు వెంబడిస్తుండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పగలు, రాత్రిరోడ్లపై ఇవిగుంపులు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.మండల కేంద్రంలోని వీధిల్లో కుక్కల బెడద అధికంగా ఉందని,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కుక్కలు గుంపులుగా సంచరిస్తున్న దృశ్యం.

## బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు గెలిచిన వారు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని చెప్పుకోవడం సిగ్గుచేటు : బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల నియోజకవర్గంలో 131 గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎక్కువ గెలిచారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పెట్టుకోవడం సిగ్గుచేటు అని బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన వీడియో ద్వారా ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో నేను బలపరిచిన అభ్యర్థులు ప్రత్యక్షంగా 27 సర్పంచ్ స్థానాలను మరియు తన మద్దతుతో ఏకంగా 9 సర్పంచ్ స్థానాలను మొత్తం 36 స్థానాలను గెలిపించుకున్నట్లు ఆయన తెలిపారు. కానీ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ఆ వర్గం,ఈ వర్గం ఎక్కువ స్థానాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నామని మరియు ఏకగ్రీవ పంచాయతీల్లో కూడా మా అభ్యర్థులే అని పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. గ్రామాలలో సర్పంచ్లు ఎవరి మద్దతుతో గెలిచారో ఓసారి గ్రామాలకు వెళ్లి ప్రజలను అడగాలని కోరారు. ఈ విషయంపై ఎవరికి ఏ అభ్యంతరం ఉన్న ఏ చౌరస్తాలోనైనా చర్చకు సిద్ధం అని అన్నారు.

## ఎంఐఎం నూతన కమిటీ ఎన్నిక



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం ఎం జి గార్డెన్ నందు ఎంఐఎం మండల పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు నుంచి అబ్దుల్ సమ్మద్ బిన్ అబ్దాత్, మహబూబ్నగర్ పార్లమెంటు కోఆర్డినేటర్ జబీర్ బిన్ అల్ జబేరి, మహబూబ్నగర్ జిల్లా ప్రెసిడెంట్ అబ్దుల్ హాది, వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ ఎం ఏ రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన నాయకులు బానిస్టర్ అసదు ద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా మైనారిటీల ,దళితుల వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పార్లమెంటులో ధైర్యంగా మాట్లాడుతున్నారు .అదే ధైర్యంతో కార్యకర్తలు ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు అందరం ఐక్యంగా పనిచేయాలి వార్డు నుంచి మండల ,నియోజకవర్గం వరకు జెండా ఎగరాలి అని తెలిపారు. మండల అధ్యక్షునిగా నిరంజన్, పట్టణ అధ్యక్షులుగా ఇమ్రాన్ ను ఎన్నుక కావడం జరిగింది. అదేవిధంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో రక్త నిల్వలు తగ్గిపోవడం వలన ఎంతోమంది బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆవేదనను గుర్తించి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తేదీ 18-12-2025 గురువారం నాడు పాత బస్టాండ్ లోని రాజీవ్ సర్కిల్ ( రాజీవ్ మార్గ్ ) సమీపంలో ప్రత్యేక స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయుటకు ఆసక్తి ఉన్న దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కాగలరని కోరారు. సమాజంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న, ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో మీవంతుగా సభ్యులను ప్రోత్సహించి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు.

## జూనియర్ కాలేజీలో విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సారధి అవగాహన సదస్సు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సాంస్కృతి సారధి కార్యక్రమం టీం లీడర్ ఎన్ సువర్ణ ఆధ్వర్యంలో యువత చెడుదారుల నుండి విముక్తి వైపు, మాదక ద్రవ్యాలపై దుర్వినియోగం, విద్యార్థులు వాటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు. ప్రస్తుత పరిస్థితులు ఎలాంటి చట్టాలు ఉన్నాయి వాటి పైన అవగాహన సదస్సు లో విద్యార్థులకు తెలిపారు. ఆమె మాట్లాడుతూ అమ్మాయిలను వేధించిన ర్యాగింగ్ చేసిన కిడ్నాప్ చేసిన ఎలాంటి శిక్షలు గురి అవుతారని విషయాలు తెలియజేశారు. విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత. జీవితంలోఎలా ఉంటే మనకు మంచి మార్గం దక్కుతుందని వారికి వివరించి తెలిపారు. . ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క విలువ దాని ప్రాముఖ్యత. ప్రజాస్వామ్యం ఎలా మనుగడ సాగించాలో మొదలైన అంశాలను తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో సువర్ణ, శ్రీనివాసులు, కృష్ణయ్య, డప్పు నరసింహ, శివలింగం రాధా ,శ్రీదేవి ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులకు మంచి అవగాహన సదస్సులో తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడిదారులు పోకుండా విలువైన జీవితాన్ని నిర్ణయించుకోవాలని, చక్కగా చదువుకున్నట్లైతే చదువు వల్ల మంచి నేర్చుకుని మంచి మార్గం వెల్లవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కౌన్సిలర్ సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, విమలాదేవి, వెంకటేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్జీవో సంస్థ సెమ్‌సెంటర్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్





**గట్టు సూర్య న్యూస్ :** మంగళవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఎన్జీవో సంస్థ సెమ్ సెంటర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై,రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం, ఎన్జీవో సంస్థ సెమ్ సెంటర్ సూపర్ మార్కెట్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సిద్ధప్ప, మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, డా. మహేంద్ర, వీరేష్ నాయుడు, ఆంజనేయులు, కంసలి హరికృష్ణ, సద్దాం హుస్సేన్, పరమేశ్ ఆచారి, ఆరగిద్ద ఎక్స్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలే గెలిపించాయి

### మల్దకల్ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్

### ఉప సర్పంచ్ సత్యమ్మ ఆంజనేయులు



**మల్దకల్ సూర్య న్యూస్:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య బలపరిచిన అభ్యర్థి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్, ఉప సర్పంచ్ సత్యమ్మ, ఆంజనేయులు గెలుపొందారు. తమపై నమ్మకంతో గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామం కోసం గతంలో చేసిన సామాజిక సేవలో ప్రజలు గుర్తించి ఓటు వేసి గెలిపించారని సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ అన్నారు. గ్రామ అభివృద్దె ధ్యేయంగా పని చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో కలిసికట్టుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

# పియులో టేబుల్ టెన్నిస్‌కు ఎంపికలు

**మహబూబ్ నగర్ క్రీడలు పియూ సూర్య న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీకి సంబంధించిన టేబుల్ టెన్నిస్ పురుషుల ఎంపికలను ఈ నెల 19 న మరియు షటిల్ బ్యాడ్మింటన్ పురుషుల ఎంపికలను 20 ననిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు మంగళవారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈ ఎంపికలను యూనివర్సిటీ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దగ్గర ఉంటాయని అందరు క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరవ్వాలన్నారు.ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులందరూ తమ కళాశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్ ఎస్ ఎస్ సి సర్టిఫికెట్ ను సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ సంతకంతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ తీసుకురావాలని లేని యెడల క్రీడల్లో పాల్గొనే అర్హత ఉండదని తెలిపారు.క్రీడాకారులు యొక్క వయసు 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య ఉండి పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలో చదువుతున్నట్టు ఉండాలి. ఇందులో ఎంపికైన క్రీడాకారులు టేబుల్ టెన్నిస్ అమిత్ యూనివర్సిటీ తమిళనాడు లో జరుగు టోర్నమెంట్లో మరియు షటిల్ బాడ్మింట్ క్రీడాకారులు క్లిఫ్ డీమ్డ్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ లో ఈనెల 25 నుండి 28 వరకు జరుగు పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీలకు అతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ హాజరవుతున్నట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు.

# భోజన ప్రియులకు శుభవార్త
## హైవే బావర్చి రెస్టారెంట్ 14వ వార్షికోత్సవ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించిన యాజమాన్యం



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని హైవే బామర్చి రెస్టారెంట్ 14వ వార్షికోత్సవ సందర్భంగా భోజన ప్రజలకు శుభవార్త అందించిన బావర్చి రెస్టారెంట్ యాజమాన్యం 200 రూపాయల ఫుల్ బిరియాని 100 రూపాయలు ప్రకటించడంతో భోజన ప్రియులు క్యూ లైన్ లో నిల్చున్నారు. హైవే బావర్చి రెస్టారెంట్ యాజమాన్యం బత్తుల కవిత మహేష్ యాదవ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు మమ్మల్ని నడిపించిన కస్టమర్ దేవుళ్లకు మేము రుణపడి ఉంటాము ఇలాగే మాపైన మీ అభిమానం కొనసాగాలని కోరుకుంటున్నాము. తదనానంతరం రెస్టారెంట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ సిబ్బంది మహేష్ యాదవ్ మిత్రబృందం పాల్గొన్నారు.

# బిజ్వారం శ్రీనివాస రెడ్డిను సన్మానం చేసిన గ్రామ పెద్దలు



**మల్దకల్ సూర్య న్యూస్:** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మల్దకల్ మండలం బిజ్వారం నూతన గ్రామ సర్పంచ్ గా శైలజ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా గ్రామ పెద్దలు ఎన్నుకోవడం జరిగింది. ఈ శుభ సందర్భంగా మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో సూర్య రిపోర్టర్ సత్యం, పాలకేంద్రం గోపాలకృష్ణ, గ్రామ పెద్దలు శ్రీనివాసులు రెడ్డి ఫామ్ హౌస్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సర్పంచ్ గా శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాసేవ లక్ష్యంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గతంలో చేసిన సామాజిక సేవలు ప్రజలు గుర్తించి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవం చేసినందుకు ముక్కోటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ గోవిందు, పాపిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి తిమ్మన్న, టిల్లమన్న, దుబ్బన్న, రామాంజనేయులు, పొడుగు గోవిందు, కుక్కల కృష్ణ, పెద్దింటి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.



**అలంపూర్ సూర్య న్యూస్ :** గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు వివిధ విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో ఉన్న జడ్పీహెచ్ఎస్ ఆవరణలో గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా ఎర్రవల్లి మండలానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పలు గ్రామ పంచాయతీల ఓటర్ లిస్టును వార్డుల వారీగా పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు నుషిత, నరేష్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణ..

- “నాగరాలలో పకడ్బందీగా పోలింగ్ ఏర్పాట్లు”
- “మూడు సెంటర్లలో శాంతియుతంగా కొనసాగిన ఓటింగ్ ప్రక్రియ”
- ‘అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏఓ) హేమావతి జోనల్ ఆఫీసర్‌గా పర్యవేక్షణ”
- “పోలీస్ నిఘాతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం:ఎస్ఐ హిమబిందు”




**శ్రీరంగాపూర్, సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోని నాగరాల గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ సెంటర్లలో ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తూ శాంతియుతంగా ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందినీ తెలిపారు.ఈ ఎన్నికలకు అగ్రికల్చర్ ఆఫీసర్ హేమావతి జోన్ ల ఆఫీసర్‌గా వ్యవహరిస్తూ పోలింగ్ వ్యవస్థను సమర్థవంతంగా పరిశీలించి, పర్యవేక్షించారు. పోలింగ్ బూత్‌ల ఇన్‌చార్జిలుగా నియమితులైన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. ఓపీఎస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం మూడు పోలింగ్ సెంటర్లలో దాదాపు 28 మంది ఓపీఎస్ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. వారు ఉదయం నుంచే అప్రమత్తంగా ఉండి ఓటింగ్ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించారు. ఓటర్లు వరుసగా నిలబడి ఓటు వేసేలా మార్గనిర్దేశం చేస్తూ, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా కట్టుదిట్టంగా వ్యవహరించారు. పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత.. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసులు సహకరించారు. ఓటర్లు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు తీసుకున్నారు.రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం రెవెన్యూ డిపార్ట్మెంట్‌కు చెందిన విలేజ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన ఏర్పాట్లు, ఓటర్లకు సమాచారం అందించడం, సిబ్బందికి సహకారం అందించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు పోలింగ్ బూత్ సిబ్బందికి తాగునీరు, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి వసతులు వంటి అన్ని సౌకర్యాలు అందించారు. దీని వల్ల సిబ్బంది ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ, ఓటింగ్ ప్రక్రియను ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తిచేశారు.శాంతియుత ఎన్నికలకు అధికారుల కృషి మొత్తంగా నాగరాల గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగడానికి ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ విభాగం, గ్రామపంచాయతీ సిబ్బంది,సమన్వయంతో చేసిన కృషి ఫలించింది. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి తగ్గట్టుగా ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారని గ్రామస్తులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. నాగరాలలో నిర్వహించిన ఈ ఎన్నికలు నియమ నిబంధనలతో, సమన్వయంతో, శాంతియుతంగా ఎన్నికలు ఎలా జరగాలనే దానికి మంచి ఉదాహరణగా నిలిచాయి.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వక కలిసిన వివిధ మండలాలకు చెందిన నూతన సర్పంచ్ వార్డు మెంబర్ సభ్యులు





**గద్వాల సూర్య న్యూస్ :** మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా గద్వాల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నూతన సర్పంచిగా, వార్డు మెంబర్లు గా గెలిచిన అభ్యర్థులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నూతన సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మీ గ్రామానికి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వివిధ మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం

- ఈ ఎన్నికల ఫలితాలే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో పునరావృతం అవుతాయి
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు మంగళవారం జిఎంఆర్ స్వగ్రామమైన దమగ్నాపూర్ గ్రామంలో మొదటి రెండో విడత ఎన్నికలలో గ్రామాల సర్పంచ్‌లు గా నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచ్ లకు ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే – ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనం.అన్నారు. నూతనంగా గెలిచిన కాంగ్రెస్ సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్స్ కు దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి, రెండో విడత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్ లు, మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యేజిఎంఆర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 80% శాతం సర్పంచ్ లను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయని, రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. మూడో విడత ఎన్నికలు జరుగుతున్న భూత్పూర్, మూసాపేట్, అడ్డాకుల మండలాలలో సైతం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సర్పంచులను గెలుచుకుంటుందని తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది 3వ విడత ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగే 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించిన 3వ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి, టీ-పోల్ పోర్టల్ ద్వారా ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా 7 మండలాలలోని 3 వ విడతలో నిర్వహించే 151 గ్రామ పంచాయతీలు, 1412 వార్డులకు ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), ఓపిఓలకు (ఓపిఓ) ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని పరిశీలకులు వివరించారు. 3వ విడత గ్రామపంచాయతీ సంబంధించి 3629 సిబ్బంది (పీఓలు, ఓపిఓలు కలిపి) రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, నోడల్ అధికారి సీతారాం నాయక్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం

- గెలుపొందిన సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని.. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.రెండవ విడతలో గెలుపొందిన 12మంది బిఆర్ఎస్ సర్పంచులను, వార్డు సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికలతో అర్థం అయ్యిందని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% అని ప్రజలకు స్పష్టమైందని అన్నారు.

## అడ్డాకులలో పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**అడ్డాకుల సూర్య న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అధికారులు పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# తుది విడత పంచాయతీ ఎన్నికలలో పకడ్బందీగా ఏర్పాట్లు

- నిబంధనలు ఉల్లంఘించిన లేదా భయభ్రాంతులకు గురి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**పెబ్బేరు సూర్యన్యూస్:** వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణ ములో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం పెబ్బేరు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పరిశీలించారు. మూడవ విడతలో పెబ్బేరు మండలంలో 17 సర్పంచి, 141 వార్డు మెంబర్లు, బుధవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగే పోలింగ్‌లో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ భద్రత కల్పించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్ నిరంతర నిఘా పెడుతూ ఎక్కడైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన లేదా భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల అథారిటీ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఆయా మండలాలకు తుది విడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు 968 ప్రిసైడింగ్ అధికారులు, 1271 ఒ .పి.ఓ లు వెరసి 2239 మంది పోలింగ్ సిబ్బంది మంగళవారం మెటీరియల్ తీసుకొని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు పెబ్బేర్ మండలంలో, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ భీమ్య నాయక్. ఆర్డీఓ సుబ్రమణ్యం..తాసిల్దారులు. ఎంపీడీవోలు ఎంపిఓ. తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌ను సన్మానించిన సరిత



**మల్దకల్ సూర్య న్యూస్:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో మల్దకల్ మండలం సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పరి చిట్టెమ్మ గోపాల్, మూడవ వార్డు నుండి గెలుపొందిన గడ్డమీద సత్యమ్మ ఆంజనేయులు ఉపసర్పంచ్ గా ఎంపిక కావడంతో గద్వాల జిల్లా సరిత క్యాంప్ కార్యాలయం లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్దకల్ గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహాయసహకారాలు అందజేస్తామని సరితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757